

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జడ్చర్ల : పేదింటి ఆడబిడ్డ పెళ్లికి గత ప్రభుత్వాలు, నాయకులు గానీ ఎవరైనా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారా అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో (42) మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం పొందిన, వివిధ పథకాల ద్వారా లబ్ధి గ్రామాల్లో చర్చ జరపాలని,మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు.

ఆగస్టు నెలాఖరులోగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ.

జడ్చర్ల మున్సిపాలిటీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి పూర్తి కార్యాచరణ, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుపుతున్నామని, దాదాపు 800 ఇండ్లకు సంబంధించి పూర్తిగా నిరుపేదలు, ఇల్లులేని వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. అధిక శ్రావణ మాసం కావునా ఆగస్టు నెలాఖరులోగా లబ్ధిదారులకు ఇండ్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.

నవతెలంగాణ



మహబూబ్‌నగర్ 1

మంగళవారం 1 ఆగస్టు 2023

ప్రజావాణి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో సోమవారం ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన 8 ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కే నరసింహ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధి,కారులను ఎస్పీ ఆదేశించారు.బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

ఎన్నికల బరిలో మాజీ మంత్రులు?

- జిల్లాలో క్లీన్ స్వీప్ లక్ష్యంగా కదలకలు
- స్థానికంగా ఎమ్మెల్యేలపై వ్యతిరేకత
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్యనే ప్రధాన పోటీ
- గెలుపోటములను నిర్ణయించనున్న, వామపక్షాలు, బీజేపి







30 ఏండ్లుగా పదవులలో ఉన్న రాజకీయ ఉద్దండులు మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి 2023 డిసెంబర్ లో జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికలకు కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం కాంగ్రెస్ పార్టీ నుంచి కొల్లాపూర్‌లో పోటీ చేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.ప్రభుత్వం ఎన్నిక పథకాలు పెట్టినా..బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎదురు ఈదుతుండగా కాంగ్రెస్ మాత్రం పట్టు సాధించడానికి ప్రజలల్లోకి వెళ్తున్నారు..వామపక్షాలు బీజేపీ,బీఎస్పీ,పార్టీలు గెలుపోటములను నిర్ణయించే స్థాయిలో ఉన్నారు. మరో ఐదు నెలల్లో తెలంగాణ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో విజయం సాధించడానికి వివిధ రాజకీయ పార్టీలు రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నాయి.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లాగా ఏర్పడిన తర్వాత రెండోసారి తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటిసారి మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి బీజేపీ నుంచి మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేయగా ఆయన కుమారుడు నాగం శశిధర్ రెడ్డి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా బరిలో నిలిచారు. తండ్రి మహబూబ్‌నగర్లో కొడుకు నాగర్ కర్నూల్‌లో ఇరువురు టీఆర్ఎస్ చేతిలో ఓడిపోయారు. మర్రి జనార్దన్ రెడ్డి టీఆర్ఎస్ అభ్యర్థిగా స్వల్ప మెజార్టీతో బయట పడ్డారు.. కాంగ్రెస్ అభ్యర్థిగా కూచుకుళ్ల దామోదర్ రెడ్డి పోటీ చేసి మర్రి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.2018 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి చేతిలో మాజీ మంత్రి సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి ఓటమి పాలయ్యారు. 2023 డిసెంబర్లో జరిగే ఎన్నికల్లో మరోసారి నాగం ఎన్నికల బరిలోకి రానున్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న కూచుకుల్ల దామోదర్ రెడ్డికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొన్నది. ఈసారి మర్రి జనార్దన్ రెడ్డినీ ఎలాగైనా ఓడించాలని కూచుకుల్ల దామోదర్ రెడ్డి కంకణం కట్టుకున్నారు. ఇద్దరిలో ఎవరికి టికెట్ వచ్చినా మనస్ఫూర్తిగా పనిచేస్తే మర్రి జనార్దన్ రెడ్డి గెలుపు అంత సులభమేమి కాదు. మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి మరోసారి ఎన్నికల్లో నిలబడి తన సత్తా ఏంటో చూపాలని పట్టుదలతో ఉన్నారు.మరో మాజీ మంత్రి జూపల్లి కష్ణారావు 2018లో బీఆర్ఎస్ నుంచి కొల్లాపూర్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. తర్వాత బీరం హర్షవర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. దీంతో కొల్లాపూర్ లో జూపల్లికి పార్టీలో అధిష్టానం ప్రాధాన్యత క్రమంగా తగ్గించారు. దీంతో ఆగ్రహంతో జూపల్లి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. 2018లో తనను వనపర్తి, నాగర్ కర్నూల్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఓడించారనీ ఆగ్రహంతో ఊగిపోతున్నారు. కాంగ్రెస్‌లో చేరి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం క్లీన్‌స్వీప్ చేసి బీఆర్ఎస్ అధిష్టానానికి బుద్ధి చెప్పాలని చూస్తున్నారు. ఈనెల 30న కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభ విజయవంతం చేయడం ద్వారా ఓటర్లకు భరోసా కల్పించాలనే ఉత్సాహంతో ఉన్నారు. కొల్లాపూర్‌లో కాంగ్రెస్ ను బలోపేతం చేయడానికి చింతలపల్లి జగదీశ్వరరావు మొదటి నుంచి కృషి చేస్తున్నారు.. మరో యువ నాయకుడు రంగినేని అభిలాష్ రావు సైతం గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందిస్తున్నారు. మొదటి నుంచి పనిచేస్తున్న వీరు ఇరువురు జూపల్లికి మద్దతు పలికితే బీఆర్ఎస్‌ను ఢీకొనగలరు. అయితే ఇప్పటికే జగదీశ్వరరావు ఎన్నికల బరిలో నిలవడం ఖాయమంటూ ప్రచారం చేసుకుంటున్నారు. వీరి మధ్య ఉన్న అంతరాన్ని అధిష్టానం పరిష్కారం చేయకపోతే బీఆర్ఎస్ విజయం నల్లేరు మీద నడకే. కొల్లాపూర్ లో నిర్వహించే సభ ద్వారా మేమంతా ఐక్యంగా ఉన్నామనే సంకేతాన్ని ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన బీరం హర్షవర్ధన్ రెడ్డి అనతి కాలంలో గులాబీ కండువా కప్పుకున్నారు. అయితే ఆయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు బీఆర్ఎస్‌లోకి రాలేదు.బీఆర్ఎస్ లో ఉన్న సీనియర్ నాయకులు ఎవరూ బీరం హర్షవర్ధన్ రెడ్డికి దగ్గర కాలేదు. దీంతో స్థానిక ఎమ్మెల్యేకు ప్రజా ఆదరణ కరువైంది. మరో మూడు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న తరుణంలో నాయకుల మధ్య సఖ్యత ఉంటే కాంగ్రెస్ గెలుపు ఇక్కడ సునాయాసమని చెప్పవచ్చు.

అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని కలలు గంటున్నారు. ఇప్పుడు ఆయన ప్రభుత్వ వీప్‌గా కొన సాగుతున్నారు. ఇతను అనుసరిస్తున్న వైఖరి ప్రజలకు నచ్చడం లేదు. తనకు వ్యతిరేకంగా మాట్లాడితే దాడులు చేయడం కార్యకర్తలను తిట్లతో మందలించడం ఆయనకు పరిపాటిగా మారింది. నాగర్ కర్నూల్ ఎంపీగా ఉన్న పోతుగంటి రాములు లేక ఆయన కుమారుడు భరత్ ప్రసాద్ అచ్చంపేట నుండి బరిలో నిలవాలని భావిస్తున్నారు. గువ్వలకు టికెట్ వస్తే పోతుగంటి రాములు నుంచి సంపూర్ణ సహాయ సహకారాలు అందే అవకాశాలు లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు.జడ్పీ చైర్మెన్ విషయంలో తన కుమారుడు భరత్ ప్రసాథకు సహకరించలేదన్న కారణంతో వారి మధ్య ఎడం పెరిగింది. డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకష్ణ రెండు పర్యాయాలు ఓటమిపాలయ్యారు. ఇతనికి కొంత సానుభూతి పెరిగింది. ప్రభుత్వ వ్యతిరేకత ఎమ్మెల్యే పట్ల కోపం రెండు ఈయనకు కలిసొచ్చే అంశాలు. గువ్వల బాలరాజుకు ఎంపీ రాములు సహకారం లేకుంటే చిక్కుడు వంశీకష్ణ గెలుపు అంత కష్టమేమి కాదని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారు. సంక్షేమ పథకాల అమలు ఎలా ఉన్న ఇతను వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు నచ్చడం లేదు. ఈసారి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కి అవకాశం ఇస్తే సునాయాసంగా గెలుస్తారు. కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ నుంచి గోలీ శ్రీనివాసరెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. వీరు తప్ప స్థానిక ఎమ్మెల్యేకు తిరిగి మరో అవకాశమిస్తే బీఆర్ఎస్ గడ్డుకాలం ఎదుర్కొనక తప్పదు. కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి మరోసారి టికెట్‌ను ఆశిస్తున్నారు. 2018లో ఎమ్మెల్యేగా ఓడిన తర్వాత మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ప్రస్తుతం ఆయన మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్ గాంధీ దగ్గర ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఐదు సంవత్సరాలుగా ఇటు పార్టీకి అటు ప్రజలకు దూరంగా ఉండటం చేత ప్రజలు ఆయనను పూర్తిగా మర్చిపోయారు.ఇక్కడ నుంచి ప్రముఖ ఎన్నారై ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ మధ్యకాలంలోనే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈయన నియోజకవర్గంలో తన ట్రస్టు ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి అవకాశం వస్తే టీఆర్ఎస్ ను చిత్తుచిత్తుగా ఓడించే అవకాశాలు ఉన్నాయని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ఇంకా ఇక్కడి నుండి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సైతం ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిలబడాలని టికెట్ ఆశిస్తున్నారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక సేవలు సైతం అందించారు. మూడో వ్యక్తి తల్లోజూ ఆచారి ఇప్పటికే ఐదుసార్లు పోటీ చేసి ఓడిపోయారు. 2014 లో 75 ఓట్లతో ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 2018 లోనూ ఓడిపోయారు. ఆచారికి కార్యకర్తల బలం తగ్గింది. ఈ మధ్య బిజేపి వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారు..అయితే ఐదు సార్లు ఓడిపోయిన ఆచారి మరోసారి ఎన్నికల బరిలో నిలువనున్నారు. ఆయన జాతీయ బీసీ కమిషన్ సభ్యుడిగాగా పనిచేసిన అనుభవం ఉంది. ఈసారి కాంగ్రెస్,టీఆర్ఎస్,బీజేపీ మధ్య పోటీ ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నాగర్ కర్నూల్ జిల్లాలో వామపక్షాలతో పాటు బీజేపీ, బీఎస్పీ ఓట్లు కీలకంగా మారనున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తిలో బీజేపీకి పట్టు ఉంది. అచ్చంపేటలో సీపీఐ(ఎం) కు పట్టు ఉంది. వీరికి అనేక ప్రజాసంఘాల బలం ఉంది. బీఎస్పీకి సైతం ఓటింగ్ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు సహజంగానే వ్యతిరేకత ఉంటుంది. అధికార పార్టీ పట్ల ఉన్న వ్యతిరేకతను ఏ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకుంటుందో ఆ పార్టీకే విజయం చేకూరే అవకాశాలు ఉన్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి





నవతెలంగాణ- మహమ్మదాబాద్

ఎన్‌ఆర్‌ఈజీఎస్,5లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. పనులు పూర్తయిన తర్వాత గ్రామస్తురాల నుంచి లంచం తీసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పాండురంగయ్య. 9వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ,డీఎస్పీ శ్రీకష్ణ గౌడ్ నేతత్వంలో దాడులు చేసి పట్టుకున్నారు. అదే గ్రామానికి చెందిన సువర్ణ మహిళ కాంట్రాక్టర్. ఎస్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. పనులు పూర్తయిన తర్వాత జూన్ 1వ తేదీన 4 లక్షల రూపాయల , తర్వాత జూన్ 8వ తేదీన 41 వేల రూపాయల చెక్కును అధికారులకు అందించారు. పనులు చేపట్టిన మహిళ కాంట్రాక్టర్ నుంచి 20వేల రూపాయలు ఇవ్వాలని గ్రామపంచాయతీ సెక్రటరీ డిమాండ్ చేశారు. చివరికి 9 వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకున్నది. దీంతో ఏసీబీ అధికారులను బాధితురాలు ఆశ్రయించింది.నంచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పాండురంగయ్య డబ్బులు తీసుకుంటుండగా సోమవారం రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏసీబీ డీఎస్పీ బి శ్రీకష్ణ గౌడ్ తెలిపారు. ఈ దాడులు ఏసీబీ అధికారులు లింగస్వామి,జిలాని, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

కూలిన ఇల్లు పరిశీలన



మిడ్జిల్ : ఇటీవల భారీ వర్షాలకు కూలిన ఇల్లును జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరిశీలించారు. సోమవారం మండలంలోని వేముల గ్రామానికి చెందిన శేఖర్ ఇంటిని పరిశీలించారు. ఇంటి స్థలంలో గృహలక్ష్మి పథకంలో కొత్త ఇల్లు మంజూరు చేస్తానని ఆమె ఇచ్చారు. కూలిపోయిన ఇంటి మట్టిని తొలగించడం కోసం 8500 రూపాయలను అందజేయడం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్యా,ఎంపీపీ సుదర్శన్ బరిగెల, జెడ్పీటీసీ శశిరేఖబాలు బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుధాబాల్ రెడ్డి,గిరినాయక్ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనువాస్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ ల సంఘంఅధ్యక్షుడు జంగారెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడుశ్రీనువాస్ గౌడ్, సర్పంచ్ లు నారాయణ్ రెడ్డి, సంయుక్త రాణి జైపాల్ రెడ్డి,రాధిక ప్రతాప్ రెడ్డి, భీమ్ రాజ్ శివప్రసాద్, చెన్నయ్య నాయకులు, బాలయ్య,జగన్ సుకుమార్, ఎల్లయ్యయాదవ్ ,ఆంజనేయులు,వీరారెడ్డి, నర్సింహ, విజయానాయక్, వెంకటయ్య,బిక్షపతి, సురేష్,జగన్ గౌడ్ పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి : ఎంపీపీ



మిడ్జిల్ : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యామని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. సోమవారం మండల మండల మండల కేంద్రంలో జడ్చర్ల ఎమ్మెల్యేడాక్టర్ సి.లక్ష్మారెడ్డి సహకారంతో మండలంలోని బోయిన్ పల్లి గ్రామానికి చెందిన పి.రమేష్ కు మంజూరు అయిన 36,000 రూపాయల సీఎం నిధి చెక్కును అందజేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుధాబాల్ రెడ్డి అందజేశారు. దేశంలో ఎక్కడ లేనివిధంగాతెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కేసిఆర్ గారు ఉన్నారు అని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు నారాయణ్ రెడ్డి,రాధిక ప్రతాప్ రెడ్డి, జగన్ గౌడ్ ,సురేష్,రవీంద్రా,యాదయ్యా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు కేంద్ర బిందు పాలమూరు

- బీజేపీ ఈ ప్రాంతాన్ని ఎన్నటికీ మరువదు
- సమస్యలపై పోరాటానికి కార్యాచరణ మొదలు
- కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఈ రాష్ట్రంలో ఏ మార్పు వచ్చిన, ఏ పోరాటం వచ్చిన దానికి కేంద్ర బిందువు పాలమూరు...బీజేపీ ఈ ప్రాంతంను మర్చిపోదు..ప్రజా సమస్య ల మీద పోరాటం చేయడానికి బీజేపీ కార్యాచరణ ఉంది... బీ ఆర్ ఎస్ అన్ని మోసపూరిత హామీలు... కేంద్రం దేశం మొత్తం లో నాలుగు కోట్ల ఇండ్లు కట్టింది... ముఖ్య మంత్రి నిజాం మాదిరి రాజభవనం కట్టుకున్నాడనీ కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి విమర్శించారు. సోమవారం సమస్యల పరిష్కార ర్యాలీ అనంతరం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుమ్మక్కు అయ్యాయి.. అందుకే కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం 10 ఎకరాల స్థలం ఇచ్చాడనీ విమర్శించారు.ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన రేషన్ కార్డులు మాత్రమే ఉన్నాయి.. పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వని అసమర్ధత ఈ కేసీఆర్ ది... తెగ బలిసిన తెరాస నేతల ఆటలు కట్టిస్తామనీ అన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి వాళ్ళను వెన్నుపోటు పొడిచాడని తెలిపారు. పేపర్ లీక్ చేసి వాళ్ళ పొట్ట కొట్టారు... నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదన్నారు.

నియంత పాలన అంతం కావాలి : డీకె అరుణ

కేసీఆర్ నియంత పాలన అంతం కావాలని డీకే అరుణ పిలుపునిచ్చారు కేసీఆర్ గద్దె దిగే వరకు బీజేపీ పోరాటం చేస్తోందనీ ధీమా వ్యక్తం చేశారు. పేదలకు ఇండ్లు ఇచ్చేవరకు పోరాటం చేస్తామన్నారు. బీజేపీ అధికారం లోకి వచ్చాక ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తామనీ హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు సేవలు అందించిన కలెక్టర్ కార్యాలయం ఆయన భూములు ఉన్న ప్రాంతం లో నిర్మించడం ఆయన ఆస్తుల విలువ పెంచుకోవడం కోసమే.. పట్టణం లో ఉన్న అనేక ప్రభుత్వ స్థలాలు మంత్రి కబ్జా చేశాడని ఆరోపించారు.

బుచ్చన్న గౌడ్ కుటుంబానికి అండగా ఉంటా :ఎమ్మెల్యే



మిడ్జిల్ : తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడి నప్పుడు నుండి నేటి వరకు ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతో శ్రమించి పనిచేసిన తెలంగాణ మొట్టమొదటి ఉద్యమ నాయ కుడు బుచ్చన్న గౌడ్ మరణం కుటుంబానికే కాకుండా టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని వేముల గ్రామానికి చెందిన బుచ్చన్న గౌడ్ మరణించడంతో సోమవారం ఆయన వెంటికెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంబడి జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్లు యాదయ్య, ఎంపీపీ బర్గెల సుదర్శన్, బీఆర్ఎస్ ఊరు కొండ మండలం అధ్యక్షులు గిరి నాయక్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు బాల్ రెడ్డి, బాధపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, నారాయణరెడ్డి జైపాల్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజు, తదితరులు ఉన్నారు.

వరి నాట్లాతో రైతులు బిజీ బిజీ..

- మిట్ట పంటలు పాడాయే
- బురద పంటల్లోనే అధిక దిగుబడులు



నవతెలంగాణ - బాలానగర్

ఈ సంవత్సరం వర్షాకాలం కాస్త ఆలస్యం కావడంతో రైతులు జులై చివరి వారంలో తుం పురు వర్షాధారానికి ఆధారపడిన పంటలు మొక్కజొన్న, జొన్న, కంది ,పెసర పంటలు అధిక సాగు చేశారు. తుఫాన్ కారణంగా మెట పంటలు పూర్తిగా పాడైపోవడంతో రైతన్నలు బోరు బావుల కింద నీటిమట్టం పెరగడంతో గురి సాగు అధికంగా సాగు చేస్తున్నారు. మిట్ట పొలాలలో కలుపు ములుపు ఒకేసారి రావడంతో రైతులు బోరు బావుల కింద వరి నాట్లలో నిమగ్నమయ్యారు. ఈ సంవత్సరం మొక్కజొన్న .పత్తి. కంది పంటలు ఆశించినంత రాకపోవచ్చు. బాలానగర్ మండలంలో బాలానగర్. రాజాపూర్ రెండు వాగులు ఉండటంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. మాజీ ఎమ్మెల్యే మల్లు రవి వాగుల పైన అక్కడక్కడ చెక్ డ్యాములు నిర్మించడంతో భూగర్భ జలాలు పెరిగాయి చెరువులు. కుంటల్లో మిషన్ కాకతీయ వలన నీటిమట్టం పెరిగింది బోరుబావులు పుష్కలంగా నీరు వస్తున్నాయని రైతులు తెలిపారు. బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలలో దాదాపు 4 వేల వ్యవసాయ బోర్లు ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి తెలిపారు ప్రస్తుతం మిట్ట పొలాలు సాగు చేసిన పంటలు పాడయినది వాస్తవం నిజమేనని బోరుబావులకింద మాత్రం రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంబడే బీఆర్ ఎస్ భూ కబ్జాలను బయటకు తీస్తాం

- పేదల అసైన్డ్ భూములుకు పట్టాలిస్తం
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనం పల్లి అనిరుద్ రెడ్డి



నవ తెలంగాణ - మిడ్జిల్

నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ అంటేనే ఇసుక మట్టి మాఫియాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే బీఆర్ఎస్ నాయకుల భూకబ్జాలను బయటకు తీస్తామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి బీఆర్ ఎస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సోమవారం మండలంలోని సింగం దొడ్డి గ్రామానికి ప్రజాహిత పాదయాత్ర చేరుకున్నది మండల నాయకులు, గిరిజన మహిళలు మంగళారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, తండాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క గ్రామం కూడా అభివృద్ధి చెందలే కానీ ఇసుక, మట్టి, మాఫియాలు భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రశ్నించే వారిపై దాడులకు దిగుతున్నారని విమర్శించారు, పేద ప్రజలకు ఇండ్లు లేక ఎంతో ఇబ్బందులు గురవుతున్నారని కెసిఆర్ మాత్రం ప్రభుత్వం ఏర్పడిన వెంబడే పెద్ద బంగ్లా నిర్మించుకున్నాడని తెలిపారు. పేదల అసైన్డ్ భూములను పట్టాలి ఇప్పిస్తామని తెలిపారు, కర్ణాటక తరాలు మహిళలకు ఉచిత బస్సాసులు, 500 రూపాయలకు సిలిండర్, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కవులు రైతులకు రైతుబంధు ప్రతి సంవత్సరం రైతులకు పదిహేను వేల రూపాయలు రైతుబంధు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మహ్మద్ గౌస్ రబ్బాని , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, జిల్లా జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శీను నాయక్, సర్పంచులు మున్నూరు జంగయ్య, వేముల జంగయ్య ఎంపీటీసీ, సభ్యులు గౌస్ నరసింహా, మహిళా నాయకులు, మీనాక్షి అనిత మాజీ వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జంగయ్య నాయకులు జంగయ్య పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- పంచాయతీ కార్మికులకు సంఘీభావం
- ప్రజా సంఘాల నాయకులు ,కాంగ్రెస్, నాయకులు హజరు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

26 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏసీ జిల్లా చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి ,జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ , నాయకులు రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ మండల ఎంపీడీవో ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ప్రభుత్వం తక్షణమే డిమాండ్లు పరిష్కరించాలని లేనియెడల సమ్మెను ఇంకా ఉధృతం చేస్తామని, చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగ సంఘాల మండల నాయకులు బాల నాగయ్య ,వెంకట్ రాములు, పాండు ,వీరన్న బాలస్వామి ,జరీనా రాములు గౌడ్ ,వెంకటయ్య ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు అనంతరం డీపీఓ వెంకటేశ్వర్లుకి సమ్మె డిమాండ్లు పరిష్క రించాలని ప్రభుత్వానికి నివేదించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

బాలానగర్ :బాలానగర్ మండల గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె లో టీపీసీసీ ఉపాధ్యక్షులు,జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి ,హరి సింగ్ నాయక్ ,కాంగ్రెస్ నాయకులు హజరైయ్యారు. అనంతరం కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ప్రస్తుతం వీఆర్ఏలను కూడా రద్దుచేసి విద్యారతాను చూసి మార్చేసింద్రు అదేవిధంగా పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన కోరికలను తీర్చాలని జాతీయ రహదారిపై బస్టాండ్ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అని ఆయన అన్నారు.

మా డబ్బా ఇండ్లు మీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లెక్క తేల్చుద్దాం రండి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.ఎం.ఆర్



నవతెలంగాణ - మహబూబ్ నగర్

కాంగ్రెస్ పాలల్లో నిర్మించిన డబ్బా ఇండ్లు మీ పాలల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లెక్క తేల్చడం చర్చకు రండి అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జై మధుసూదన్ రెడ్డి బీఆర్ఎస్ మంత్రులకు ఎమ్మెల్యేలకు సవాళ్ళ విసిరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు ఎక్కడబడితే అక్కడ కాంగ్రెస్వి డబ్బా ఇండ్లు డబ్బా ఇండ్లు అంటూ విమర్శించేవారు మా ఇల్లు పేదలకు ఉపయోగపడ్డాయో మీ నిర్మించిన ఇండ్లు ఎంతమందికి ఇచ్చారు చర్చకు రావాలని కోరారు. జిల్లాలో వర్షాలు పడి ఇండ్లు కూలి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు కనిపించడం లేదంటూ వారి విమర్శించారు. నష్టపోయిన వారందరికీ తక్షణమే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అధికార పార్టీకి చెందినవారు దోచుకోవడం దాచుకోవడం లాగా పాలన సాగుతుందని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందించేటప్పుడు లక్ష, రెండు లక్షల కమిషన్ తీసుకొని ఇస్తున్నారని వారు ఆరోపించారు. మీరు ఇల్లు ఇచ్చిన వారిని ఓట్లు అడగండి మా డబ్బా ఇండ్లు ఇచ్చిన వారిని మేము ఓట్లు అడుగుతాం ఈ సవాలకు మీరు సిద్ధంగా ఉంటే ఎక్కడికి రమ్మన్నా అక్కడికి వస్తామంటూ ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం రైతు రుణమాఫీ పై ఉంటుందని వారు తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి కాంగ్రెసుకు అండగా నిలబడాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ ,లక్ష్మణ్ యాదవ్, అనిత,సాయిబాబా, రాములు యాదవ్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం కృషి

- బీఎస్పీ కల్వకుర్తి ఇంచార్జీ కొమ్ము శ్రీనివాస్‌యాదవ్



సామాజిక న్యాయం కోసం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రేరణతోనే బీఎస్పీలో చేరాను. కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తారన్న నమ్మకం నాకు ఉందని బిఎస్‌పి కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ కొమ్ము శ్రీనివాసులు యాదవ్ నవతెలంగాణతో అన్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : మీ కుటుంబ నేపథ్యం చెప్పండి ?

కొమ్ము :మాది వ్యవసాయ కుటుంబం. రాజకీయ నేపథ్యం కల్గి ఉంది. మా నాన్న కొమ్ము చెంద్రయ్య వంగూరు మండలం గాజరకు సుదీర్గ కాలంగా సర్పంచుగా కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌గా 10 ఏళ్ల పనిచేశారు. ఒక వైపు వ్యవసాయం చేస్తూ...మరోవైపు రాజకీయాలు చేసేవారు. మా నాయన వారసత్వంతోనే నేను క్రియా శీల రాజకీయాలలోకి వచ్చాను. ఆయన మార్గంలో నడుస్తూ... ప్రజలకు సేవ చేయాలనుకున్నాను.

నవ : కుటుంబ వివరాలు చెప్పండి ?

కొమ్ము : మానాన్న కొమ్ము చెంద్రయ్య, అమ్మ తిరుపతమ్మ సైతం పనిచేశారు. మాకు ఒక చెల్లెలు, ఒక తమ్ముడు ఉన్నారు. గాజర అభివృద్ధి కోసం మా కుటుంబం పనిచేసింది. ఈమధ్య మానాన్న రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కావడంతో విశ్రాంతిలో ఉన్నారు. అయినా... రాజకీయ సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

నవ : మీ విద్యభ్యాసం ఎలా జరిగింది ?

కొమ్ము : నా విద్యభ్యాసం ఒకటి నుంచి 10 వరకు వంగూరు మండలం గాజరలోనే చదువుకున్నాను. ఇంటర్ ఏపీఆర్‌జేసీ అనంతపూర్ కొడిగెనహళ్లి హిందూపూర్‌లో చదివాను. డిగ్రీని బద్రుక కళాశాలలో 2013లో సివిల్స్ ప్రిపేర్ అయ్యే సమయంలోనే రాజకీ యాలలోకి రావాలనుకున్నాను.

నవ : రాజకీయాలలోకి ఎందుకు రావాలని అనుకున్నారు ?

కొమ్ము : ముఖ్యంగా మాది రాజకీయ నేపథ్యం కల్గిన కుటుంబం. మానాన్న, అమ్మ సర్పంచుగా పనిచేశారు. 2021లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అడిషనల్ టీజీపీ పదవిని వదులుకొని బీఎస్పీలో చేరారు.రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నేను రాజకీయాలలోకి రావాలని అనుకున్నాను.

నవ : అనేక పార్టీలు ఉండగా బీఎస్పీలోనే ఎందుకు చేరాలని అనుకున్నారు.?

కొమ్ము : అనేక పార్టీలు ఉన్నా.. సామాజిక న్యాయం కోసం పనిచేసే పార్టీలు నాకు కనబడ లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ వారికి సమ న్యాయం జరగడం లేదు. బీఎస్పీ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతందున్న నమ్మకం నాకు ఉంది.అందుకే బిజేపిలో చేరాను. ముఖ్యంగా 52 శాతంగా ఉన్న బీసీలకు ఆ స్థాయిలో రిజర్వేషన్లు ఎక్కడ ఉన్నాయి. సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వం కోసమే కాన్సీరాం వర్ధంతి సందర్భంగా బీఎస్పీలో చేరాను. ప్రస్తుతం బీసి రిజర్వేషన్ పోరాట సమితి దక్షిణ తెలంగాణకు కన్వీనర్‌గా పని చేస్తున్నాను. స్టేట్ ఔట్ రీచ్ కమిటీ మెంబరుగాను నన్ను నియమించారు.

నవ : తెలంగాణలో మీరు అధికారంలోకి వస్తే... చేసే పనులు ఏమిటి ?

కొమ్ము : మేము అధికారంలోకి వస్తే... మొదట భూమి లేని నిరుపేదలకు ఒక ఎకరం అందేలా చేస్తాం. లెక్కకు మించి ఆస్తులు ఉంటే పేదలకు పెంచేలా చర్యలు తీసుకుంటాం. ఒక కుటుంబానికి 57 ఎకరాలకు మించి ఉంటే సమాహికంగా పంచితీరుతాం.ఇక కల్వకుర్తిలో ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం.

నవ : తెలంగాణ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది కదా ?

కొమ్ము : తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొదటి సారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ అనేక వాగ్దానాలు చేసింది. ముఖ్యంగా సెంటు భూమి లేని దళితులకు మూడు ఎకరాలు ఇస్తామని చెప్పింది. ఇప్పుడా ఊసేలేదు.

నవ : మీరు ప్రజలకు ఇచ్చే పిలుపు ఏమిటి ?

కొమ్ము : కల్వకుర్తి ప్రజలు చైతన్యం కల్గిన వారు. ఇక్కడ ఎన్‌టీఆర్‌ను ఓడించిన చరిత్ర ఉంది. స్వతంత్ర్య అభ్యర్థి ఎడ్మ కృష్ణారెడ్డిని గెలిపించారు. అందుకే ఈ సారి సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న నాకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను. మీకు తోడుగా ఏ కష్టం వచ్చినా.. వెంటనే వచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను.



అడిషనల్ ఎస్పీగా రాందాస్ తేజ



వనపర్తి : రాష్ట్రంలో సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తి అడిషనల్ ఎస్పీ బదిలీకావడంతో వనపర్తికి అడిషనల్ ఎస్పీగా హైదరాబాదులో పని చేస్తున్న రాందాస్ తేజ వనపర్తి అడిషనల్ ఎస్పీగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో హైదరాబాద్ ఏసీపీగా, ఉమ్మడి మహబూబ్నగర్ ఏసీబీ, బీఎస్పీగా విధులు నిర్వర్తించారు. ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది వనపర్తి జిల్లాలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కరించే దిశగా హామీ ఇస్తూ బాధితులకు ధైర్యాన్ని కల్పిస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎటువంటి పెండెన్సీ లేకుండా చూడాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని అడిషనల్ ఎస్పీ కి ఎస్పీ సూచించారు.

కిరాణం షాప్‌లో మద్యం విక్రయాలు : కేసు నమోదు

నవ తెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పురపాలక పరిధిలోని చెలిమిళ్ళ అంబేద్కర్ నగర్ కాలనీలో కిరాణం షాప్ లో మద్యం విక్రయిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. సోమవారం తిమ్మన్న గారి కృష్ణయ్య అనే వ్యక్తి తన కిరాణం షాప్ లో మద్యం విక్రయాలు చేస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. 10,500 రూపాయల విలువచేసే మద్యం బాటిలను స్వాధీనం చేసుకుని కృష్ణయ్య పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



'ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన ఉండాలి '



వనపర్తి : ర్యాగింగ్ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని జి. ఉత్తరయ్య అన్నారు. వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు చట్టాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య హాజరై మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతైనా అవసరమని ఆయన సూచించారు. మీరు ఎట్టి పరిస్థితిలో ర్యాగింగ్ కు పాల్పడకూడదని, ఒకవేళ అటువంటి దుశ్చర్యకు పాల్పడితే కఠిన శిక్ష పడుతుందన్నారు. దాంతో భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. అలాంటి సంఘటనలకు పాల్పడితే సర్టిఫికెట్లపై, ప్రవర్తన మీద స్టాంపు వేయడం జరుగుతుందని తదనుగుణంగా పై చదువులు చదవలేరన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు రావన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకుని కాలేజీకి పంపుతున్నారని, వారికి చెడ్డ పేరు రాకుండా మంచి ప్రవర్తనతో వారి ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. అదే మాదిరిగా కష్టపడి చదివి మంచి భవిష్యత్తు తో పాటు ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మద్దిలేటి, వైస్ ప్రిన్సిపల్ కోర్టు సిబ్బంది నాగరత్నమ్మ , శ్రీ వర్ధన్ రావు, శేఖర్, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదకు సహాయం వీజేఆర్‌ఫౌండేషన్ ఔదార్యం



ఆత్మకూర్ : ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నెంచెర్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సువర్ణ రాజు ఇంటిని బీజర్ ఫౌండేషన్ అధినేత వరకటం జగన్నాథరెడ్డి సందర్శిం చారు. ఈ సందర్భంగా వారి ఇంటిని చూసి చలించిపోయి ఇంటి నిర్మాణ కోసం 10 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణంలో భాగంగా 70 వేల రూపాయలతో కూడిన స్టీల్ రేకులు , సిమెంటు, ఇటుక, వాటికి సహాయం అందిస్తానని తెలిపారు.తక్షణ సహాయం కింద 5000 రూపాయల నగదును అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద కురుమన్న, మాసన్న, నారాయణ, ఖజాన, సత్తన్న శివ, నరేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కానాయపల్లితండాలో మంచినీళ్ల సమస్య తీర్చిన ఎమ్మెల్యే



కొత్తకోట : మండలం కానా యపల్లి గ్రామ తండాలో మంచినీళ్ల సమస్య ఉందని ఆ సమస్యను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తీర్చడాని జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ అన్నారు. సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆలన్న సూచన మేరకు ఎంపీపీ నిధుల ద్వారా నూతన బోర్ మోటార్ ఏర్పాటు చేసి నీటిని వదిలినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తండా వాసులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి, ఎంపీపీ గుంత మౌనిక, సహకరించిన వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మండల నాయకులు ,శ్రీనుజి, శేఖర్ గౌడ్, వార్డు మెంబర్లు, అంజి నాయక్, రామన్ గౌడ్,.రవీందర్ గౌడ్, డిసి రాములు, హన్మంత్, శ్రీను, మురళి ,సాయిలు ,బాబు, సిద్ధయ్య, గ్రామ నాయకులు హెూటల్ రాజు డాగ్యనాయక్, రాము నాయక్ ,రాజు నాయక్, గోవర్ధన్, వడ్డే, నాగరాజు, చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి విద్యార్థిని ఆత్మహత్య

నవ తెలంగాణ -రేవల్లి

గౌరవదేవిపల్లి గ్రామానికి చెందిన ఈర్ల దీపిక (15). దీపిక తన ఇంటి పక్కన ఉన్న శ్రీశైలంతో మాట్లాడడం తండ్రి (హనుమంతు) గమనించాడు, దీంతో తండ్రి కూతురిని మందలించి పొలం పనులకు వెళ్ళాడు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి దీపిక ఆవేశంతో ఇంట్లోనే " పురుగుల " మందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. ఇది గమనించిన దీపిక అన్నయ్య తండ్రికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో , తల్లిదండ్రులు నాగర్ కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు. రాత్రి చికిత్స పొందుతూ దీపిక మరణించింది.

ఆపరేషన్ ముస్కాన్-4తో బాలలకు విముక్తి

వనపర్తి : వనపర్తి జిల్లాలో జూలై 1 నుంచి 31 వరకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -4 కార్యక్రమం ద్వారా ఇద్దరు బాలలకు విముక్తి లభించిందని జిల్లా సహాయ కార్మిక అధికారి బి వేణుగోపాల్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ లో జిల్లా పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ, కార్మిక శాఖల ఆధ్వర్యంలో జాయింట్ ఆపరేషన్ టీం గా ఏర్పడి కొనసాగించామన్నారు. ఇద్దరు బాల కార్మికులుగా పనిచేస్తున్న బాలులను పని నుండి విముక్తి కల్పించామని పేర్కొన్నారు. ఆ బాలలను పనిలో నియమించుకున్న యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 14 నుండి 18 సంవత్సరాల లోపు 65 మంది బాలబాలికలకు యజమానుల నుండి కనీస వేతనం చెల్లించనందున ఆ యజమానులపై కనీస వేతనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఎవరైనా యజమానులు 14 సంవత్సరాల లోపు బాల బాలికలతో పని చేయించినా, 18 సంవత్సరాలలోపు బాల బాలికలను ప్రమాద భరిత ప్రదేశాలలో పనిచేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా బాలబాలికలను పనిలో పెట్టుకుంటే 9492555354 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అతిథి అధ్యాపక లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

నవ తెలంగాణ వనపర్తి

2023-24 సంవత్సరానికి గానూ వనపర్తి, పెద్దమందడి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో పనిచేయుటకు అధ్యాపక లెక్చరర్ల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు వనపర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ గోవర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి, పెద్దమందడి జూనియర్ కళాశాలల్లో ఫిజికల్ సైన్స్, పార్ట్ టైం టీచర్స్ ఉద్యోగాలకు పాత మహబూబ్నగర్ జిల్లాకు చెందిన అభ్యర్థులు తమ అర్హత కలిగిన ధ్రువపత్రాలన్నీ తీసుకొని రావాలన్నారు. ఫిజికల్ సైన్స్ పోస్టులకు ఇద్దరు అభ్యర్థులు, ఇంగ్లీష్ పోస్ట్ కు ఒకరు అవసరం ఉందని తెలిపారు. వనపర్తి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆగస్టు మూడవ తేదీన నిర్వహించే ఉదయం 10 గంటలకు డెమో క్లాసు కు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

ఎప్పటికప్పుడు ఫిర్యాదులు పరిష్కారం : కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో కలెక్టర్ ఫిర్యాదులు స్వీకరించారు. నేటి ప్రజావాణికి మొత్తం 66 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదులు వారంలోపు పూర్తి చేయాలని సూచించారు. ఫిర్యాదులు అధికంగా పెండింగ్ ఉన్న శాఖాధికారులు సరైన పరిష్కారంతో లిఖితపూర్వకంగా ఫిర్యాదు దరునికి తెలియజేస్తూ ఆన్లైన్ లో సైతం అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం రేపటి నుండి జిల్లాలో వారం రోజుల పాటు జరిగే తల్లిపాల వారోత్సవాల పై దిశానిర్దేశం చేశారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే శిశువుకు



తల్లిపాలు అందించడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు దరిచేరవని దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలనీ సూచించారు. ఎలాంటి జబ్బులకైనా ముందస్తు టీకాలు ఇప్పించడం ద్వారా బిడ్డకు మేలు చేస్తుందన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, మహిళా సంఘాలు, మెప్మా డి ఎం ఎం హెచ్ ఓ, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రతి తల్లికి బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపు ముర్రుపాలు అందించడం పై అవగాహన కల్పించేందుకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మండల స్పెషల్ ఆఫీసర్లు కేజీబీవీ రెసిడెన్షియల్ హాస్టల్స్ ను పర్యవేక్షించాలని, ఏమైనా అసౌకర్యాలను గుర్తిస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వారంలో ఒకరోజు హాస్టల్లో విద్యార్థులతో సహా పంక్తి భోజనం చేయాలని సూచించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ శాఖకు సంబంధిన అభివృద్ధి పనులు త్వరగా నాణ్యవంతంగా పూర్తి అయ్యేటట్టు చూడాలని, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ఎస్సీ, బీసీ శాఖల ద్వారా జరిగే సంక్షేమ పథకాలలో ఎలాంటి అర్జీలు పెండింగ్ లో ఉండరాదని అధికారులను ఆదేశించారు. జీవో 58, జీవో 59 ద్వారా వచ్చిన అన్ని అర్జీలు వెంటనే పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు.

జీపీ సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి:గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన జిపి కార్మికుల సమ్మె సోమవారానికి 26వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతుగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. జిపి కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51 రద్దు చేయాలని కోరారు. మల్టీపర్పస్ విధానంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు పని ఒత్తిడికి గురవుతున్నారు అన్నారు. ఎంతో శ్రమకు వచ్చి గ్రామాలను శుభ్రం చేసి అన్ని రకాలుగా సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. జీవో 60 ప్రకారం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా సిద్ధమవుతున్నారని, ప్రగతి భవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్మికులకు ఇస్తున్న వేత నాలు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవని మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్టుగా రూ.15600 /-, రూ 19500/- ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా కార్మికులు బొడ్డెమ్మ ఆడుతూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ , కాసీం నగర్ ఎం.పి. టి .సి. నాగరాజు మద్దతు తెలిపి పండ్లు పంచారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరా చారి మద్దతు ప్రకటించారు. మద్దిలేటి ,గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకులు హన్మంతు, పరశు రాములు, శ్రీనివాసులు, బాలకృష్ణ ,స్వామి, నర్సమ్మ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

పానగల్ : పానగల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా, 26వ రోజు సమ్మె మండల కన్వీనర్ సూర్యవంశం రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ, స్వచ్ఛ తెలంగాణలో క్రియాశీల పాత్ర పోషిస్తు, జనారోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు 11వ పీఆర్సీ జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు 15,600, కారోబార్ బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు 19500 రూపాయలు వేతనం ఇవ్వాలని, ప్రమాద బీమా 10 లక్షలు, సాధారణ మరణానికి ఐదు లక్షలు బీమా కట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాసన సభ తీర్మానం చేయాలని, రాష్ట్రంలో ఉన్న 50వేల మంది పంచాయతీ కార్మికులకు పీఎఫ్ ,ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బాలునాయక్ పాల్గొని మద్దతు తెలిపారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ జేఏసీ నాయకులు, సుబ్బయ్య, నాగన్న, శివరాజ్, అంజిరెడ్డి. బాలస్వామి, సురేష్,మద్దిలేటి, నాగ్య, నాగమణి చిట్టెమ్మ నాగేంద్రమ్మ, నాగ శేషమ్మ ,పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు



కొత్తకోట : కొత్తకోట గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం మంచిది కాదని ఆయన అన్నారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ,మండల అధ్యక్షులు కరీం, కార్మికులు బాలయ్య, వెంకటేష్, కమల్, బాలకొండయ్య, భాస్కర్, నాగేష్, సహదేవుడు, తిరుపతయ్య, అశోకు, రాములు, సాయిలు, శాంతన్న, ఉషన్న, మేరమ్మ గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై నిరసన ర్యాలీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మణిపూర్ లో స్త్రీల పై అత్యాచారాలను, చర్చిలపై దాడులను, చర్చిల కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జమ్మిచెట్టు నుండి అర్ డి ఓ కార్యాలయం వరకు క్రైస్తవుల శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో వనపర్తి లోని పలు చర్చిల సంఘాలు పాస్టర్లు సంఘ పెద్దలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నేషనల్ క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షులు రోనాల్డ్ జాన్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మార్టిన్ లూథర్ లు టౌన్ చర్చ్ పాస్టర్ స్టీవెన్ ప్రకాష్ జిల్లా క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షులు ఐజ క్ మాట్లాడుతూ క్రైస్తవుల పై దాడులను చర్చిల కూల్చివేతను మహిళలపై దాడులను వారు తీవ్రంగా ఖండించారు. భారతదేశాన్ని భరతమాతగా పిలుచుకునే ఈ రోజుల్లో ఒక మహిళపై అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించడం భారతదేశం తలవంచుకునే విధంగా ఉందని ఇంత జరుగుతున్న కేంద్రం నోరు విప్పడం లేదని ఇట్టి దుశ్చర్యలను ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. భవిష్యత్ లో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు అనంతరం అర్ డి ఓ కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఒలివ చర్చ్ చైర్మన్ పిడి సుకన్య కలవరి ఏసన్న, మరియప్ప, బెంజమెన్ అమృత్ సాగర్, గంధం ప్రసాద్, ప్రభాకర్, డి ఇందిరమ్మ, పిడి విజయ్ కుమార్, పిడి జయానందం, క్లారా, కనికరమ్మ పలు సంఘాల క్రైస్తవులు పాస్టర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు :చింత పట్టణంలో సోమవారం ఆత్మకూరు, అమరచింత మండల పరిధిలోని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అమరచింత పట్టణంలోని ప్రధాన వీధిలలో ర్యాలీ నిర్వహించి, పాత బస్టాండ్ దగ్గర పాస్టర్ హ్యాపీ పాల్ మాట్లాడుతూ.. మణిపూర్ రాష్ట్రంలో




క్రైస్తవులను భయంకరంగా హింసించడం కాకుండా మానభంగం చేసి చంపుతున్నారని పేర్కొన్నారు. భారత దేశంలో సెక్యులర్ దేశం అని ఇటువంటి దేశంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇట్టి సంఘటనలపై మణిపూర్ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వానికి మరియు కేంద్ర పరిపాలనకు మాత్రమే తెలుసునని, ఇవన్నీ తెలిసిన మూడు నెలల నుండి బయట ప్రపంచానికి తెలియకుండా మీడియాను బంద్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో ఆర్టికల్ 25 ప్రకారం ఎవరు ఈ మతాన్ని ఆచరించడానికి అనుసరించే హక్కు ఉందని కానీ కేంద్ర ప్రభుత్వం భిన్నంగా ప్రవర్తిస్తుందని అన్నారు. మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని పేర్కొన్నారు. అనంతరం మండల తహసీల్దార్ షేక్ చాంద్ పాషాకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇటి కార్యక్రమంలో వివిధ మండలాల్లోనీ గ్రామాలలో సంఘ పాస్టర్లు, మరియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏస్. రాజు, ఉపాధ్యక్షులు ఏస్.అజయ్, దళిత సంఘ నాయకులు మశన్న, పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లుగా మైనార్టీలు గుర్తుకు రాలేదా?

- కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సలీంఖాన్

నవతెలంగాణ - కొత్తకోట

సీఎం కేసీఆర్ కు తొమ్మిదేళ్లుగా మైనార్టీలు గుర్తుకు రాలేదా? అని ప్రభుత్వాని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సలీంఖాన్ ప్రశ్నించారు. సోమవారం కొత్తకోటలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీసీ బంధు మైనార్టీ బంధు పేరుతో లబ్ది పొందేందుకు పథకాలు పెడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఏళ్లు గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ముస్లింల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు ఉండడం లేదని మండిపడ్డారు. ఎంత చదువుకున్నా వారికి ప్రభుత్వ ప్రోత్సాహము ఉండడం లేదని దీంతో ముస్లిం యువకులు పాన్ డబ్బాలు, హరేక్ మాల్ బండ్లు, బేకరీ తయారు షాపులు, పంక్చర్ షాపులు, నడుపుకుంటూ జీవనం సాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ముస్లింల యువకుల గురించి ఏ ఒక్కనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల కంటే వెనుకబడి ఉన్నారని విద్యా ఉద్యోగ రంగాలలో అట్టడుగు స్థాయిలో ఉన్నారని ఏనాడు పట్టని ప్రభుత్వం ఈరోజు ముస్లింల ఓట్ల కోసం మైనార్టీ బంధు ఆశపెట్టి మభ్య పెట్టడంలో ఎన్నికల కోసం కెసిఆర్ జిమ్మిక్కులను మైనార్టీలు నమ్మరని మళ్ళీ మోసం చేయడంలో కెసిఆర్ కు ఎవరు సాటి రారని అన్నారు. యువత ఉద్యోగాలు లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. పదేళ్లుగా ముస్లిం యువకులకు, ప్రజలకు 12 శాతం రిజర్వేషన్ అని చెప్పి మోసాలు చేస్తూ ఇవ్వాలన్న సంకల్పం కేసీఆర్ కు ఏనాడు లేదు కావున ప్రతి ముస్లిం వచ్చే ఎన్నికలలో బిజెపి, టిఆర్ఎస్, ఎంఐఎం, నాటకాల గమనించి జాగ్రత్తగా ఉండాలని ఏ పార్టీని గుడ్డిగా నమ్మి ఓట్లు వేయవద్దని ప్రతి ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇస్తారు. ముస్లింలకు మోసాలు చేస్తారు ప్రతీసారి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ముజీబ్, తాయబ్ తదితరులు పాల్గొన్నారు.



కొత్త ఓటరు నమోదుపై అవగాహన కల్పించండి

వనపర్తి : వనపర్తి జిల్లాలో కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాల్సిన అభ్యర్థులకు అవగాహన కల్పించాలని అఖిలపక్షా ఐక్యవేదిక నాయకులు స్థానిక ఎమ్మార్వో రాజేందర్ ను సోమవారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదు విధానాన్ని ప్రజలకు అర్థం చేయించాలన్నారు. 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులు ఇంకా పదివేల మంది ఉన్నారని సరియైన ప్రకటన ప్రజలకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో డిగ్రీ, ఇంజనీరింగ్ చేస్తున్న విద్యార్థులు టైం లేక సరియైన సమాచారం లేక ఓటర్ నమోదు చేసుకోలేదన్నారు. వచ్చే ఎలక్షన్లో ప్రతి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో తాము విన్నవిస్తున్నట్లు తెలిపారు.



విద్యార్థులకు వివరిస్తున్నాం : తహసీల్దార్

అక్టోబర్ 30 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఆగస్టు 31 వరకు ఓటర్ నమోదు ప్రక్రియ బిఎల్ఓ ల ద్వారా గాని, ఆన్లైన్ ద్వారా గాని, ఎమ్మార్వో ఆఫీస్ ద్వారా గాని, చేసుకోవడానికి అవకాశం ఉందని ఎమ్మార్వో రాజేందర్ గౌడ్ వారికి సమాధానం ఇచ్చారు. ఫోన్ చేసి అడుగుతున్న విద్యార్థులందరికీ సమాచారం ఇచ్చామన్నారు. అలాగే మార్పిడి కూడా చేసుకోవచ్చని, దొంగ ఓట్లు తొలగించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు జానంపేట రాముడు, మాజీ కౌన్సిలర్ గంధం కొండన్న, గంధం సుమన్, రమేష్, సుదర్శన్ రెడ్డి, బలపీరు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ప్రజావాణికి 12 ఫిర్యాదులు

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి 12 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికా రులకు పలు సూచనలు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల్లో భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు రెండు, భూ తగాదా ఫిర్యాదులు ఎనిమిది, పరస్పర గొడవల ఫిర్యాదులు రెండు అందాయని పేర్కొన్నారు.ఈ ఫిర్యాదులను ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.

డ్రమ్ సీడర్ పద్ధతిలోనే రైతులకు ఉపయోగాలు



మదనాపురం : డ్రమ్ సీడర్ పద్ధతి వల్ల అనేక లాభాలు ఉన్నాయని వ్యవసాయ విస్తరణ అధికారిణి అనిత అన్నారు. మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామానికి చెందిన కృష్ణకుమార్ రెడ్డి పొలంలో సోమవారం నాడు డ్రమ్ సీడర్ ద్వార వరి విత్తే విధానాన్ని క్షేత్ర స్థాయి ప్రదర్శనను చేయించి అవగాహన కల్పించారు.ఈ విధానంలో పాటిస్తే నాటు వేసే ఖర్చులు తగ్గుతాయని,వరుసకు వరుసకు మధ్య దూరం వల్ల గాలి,వెలుతురు తగిలి చీడ పీడల బారి నుండి పంటను కాపాడుకోవచ్చని సూచించారు.డ్రమ్ సీడర్ పద్ధతితో రెండు గంటలకు ఒక ఎకరంలో వరి విత్తనాలను వేసుకోవచ్చని వెల్లడించారు.కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

వృద్ధురాలు కనబడుట లేదు

నవతెలంగాణ- ఆత్మకూరు.

ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల గ్రామానికి చెందిన శంకరమ్మ (57) కనిపించడం లేదని గ్రామానికి చెందిన ఆమె కుమారుడు తెలుగు వెంకటేశ్, పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినట్లు స్థానిక ఎస్సై సురేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు .గ్రామానికి చెందిన వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదులో శంకరమ్మకు సంవత్సరం క్రితం నుండి మానసిక స్థితి సరిగా లేక ఉండేదని అయితే ఆసుపత్రి యందు చికిత్స చేయించినట్లు అప్పటినుంచి బాగానే ఉండేది, కానీ మరల తిరిగి ఐదు రోజుల క్రితం మంది పిచ్చిపిచ్చి చేష్టలతో తిరుగుతూ ఉండేదని తేదీ 30.జూలై 23 ,రోజు మేము పొలం పనులు ముగించుకొని ఇంటికి వచ్చేసరికి ఇంటి దగ్గర లేదని ఇట్టి విషయంపై మేము వెతుకుతున్న సందర్భంలో గ్రామానికి చెందిన రఘు అనే వ్యక్తి మీ అమ్మ సాయంత్రం రాత్రి ఏడు గంటలకు గ్రామ శివారులోని నందిమల్ల గ్రామానికి వెళ్లే దారిలో బిజెపి ఎడమ కాలువ బ్రిడ్జి పైనుండి కిందికి నీటిలో దిగినట్లుగా తాను చూసినట్లు అతను పేర్కొన్నట్లు తెలిపాడని ,ఇట్టి విషయం ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

దోమల నివారణకు చర్యలు.,.



ఆత్మకూరు : అమరచింత మున్సిపాలిటీలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసు కున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దోమలమైన టైఫాయిడ్, అమలేరియాదుల నివారణ భాగంగా ప్రధాన వీధులలో వివిధ వార్డుల లో ఫాగింగ్ కొట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికార ప్రతినిధిగా వాకిటి శ్రీధర్

- సమన్వయ కర్తలుగా ముగ్గురు నియామకం



నవతెలంగాణ వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్ మాట్లాడుతూఎన్నికల దృష్ట్యా జిల్లా ల వారీగా రాష్ట్ర ప్రభుత్వం పదవులను కేటాయిస్తూ న్నారు వనపర్తి జిల్లాకు అధికార ప్రతినిధిగా వాకిటి శ్రీధర్ , వనపర్తినియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త , వంగూరు ప్రమోద్ రెడ్డి , వనపర్తి పట్టణ సమన్వయకర్త అరుణ్ ప్రకాష్ వనపర్తి సీనియర్స్ సమన్వయకర్త రాములు యాదవ్ గా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా అధికార ప్రతినిధి వాక్య శ్రీధర్ మాట్లాడుతూ నమ్మకంతో నాకు ఈ పదవి అప్పగించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు పార్టీ పథకాలు ప్రజలకు చేరే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు గత నాలుగు పర్యాయాలు చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గనికి చేసిన పనిని చూపించలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని జిల్లా ప్రజలు అందరూ గమనిస్తున్నారని ప్రజలు కూడా చైతన్యం అయ్యారని చదువు లేని వాళ్లు కూడా రాజకీయ పరిజ్ఞానం ఉందని ఆయన అన్నారు ప్రతిసారి గెలిచి నాలుగు సంవత్సరాలు కనిపించకుండా పోతారని ఎలక్షన్ వస్తుందన్న ఆరు నెలల ముందు వచ్చి హడావిడి చేస్తారని ఈ విషయం అందరికీ కూడా తెలుసని ఆయన అన్నారు మా నాయకుడు అలా కాదని లక్ష ఎకరాలకు పైగా నీళ్లు అందజేశారని జిల్లాను మెగా ఐకాన్ గా పేరు తెచ్చారని కలెక్టర్ కార్యాలయం మెడికల్ కాలేజ్ రోడ్డు వైటింగ్, ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చారని ఆయన అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ , ప్రమోద్ రెడ్డి, అరుణ్ ప్రకాష్ ,రాములు యాదవ్,కౌన్సిలర్స్ ఉంగ్లం తిరుమల్ ,పుట్టపాకల మహేష్ ఎల్ఐసి కృష్ణ నక్క రాములు ప్రధాన కార్యదర్శి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి గులాం ఖాదర్ గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సహాయానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆర్థిక సహాయ జిల్లాలోని క్రిస్టియన్లు మైనార్టీల నుంచి లక్ష ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులను కోరుకున్నట్టు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని ఎస్ పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 14వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. యూనిట్ కాస్ట్ లక్ష రూపాయలు ఉంటుందని, 100 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. 21 ఏళ్ల నుండి 55 ఏళ్ల వరకు అర్హులని పేర్కొన్నారు. గ్రామాల లబ్దిదారులకు లక్ష యాభై వేలు, పట్టణ వాసులకు రెండు లక్షల లోపు వార్షిక ఆదాయం ఉండాలని పేర్కొన్నారు. స్థానిక తహసిల్దార్ మంజూరు చేసిన బీసీ-సీ ధ్రువపత్రం, చర్చి పాస్టర్ మంజూరు చేసిన బాపిస్ట్ సర్టిఫికెట్ జత చేయాల్సి ఉంటుందన్నారు. లబ్దిదారుల కుటుంబాల్లో ఒకరికి మాత్రమే ఈ పథకానికి అర్హత సాధిస్తారని తెలిపారు. ఆధార్ కార్డు ఆధారంగా స్థానికతను గుర్తించి ఎంపికలు ఉంటాయన్నారు. మరింత సమాచారం కోసం 7207854914 నెంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.



'ప్రతి ఒక్కరూ సేవ గుణం కలిగి ఉండాలి'

నవతెలంగాణ - తెలకపల్లి

గ్రామాలలోని ప్రజలు తరతమ్య, కులమత బేధాలు లేకుండా ఐక్యమత్యంతో సహకార సేవ గుణం కలిగి ఉండాలని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. సోమవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి గ్రామ సచివాలయంలో సమావేశం గ్రామ సర్పంచ్ సి.వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఒకరికి ఒకరు సహాయపడుతూ శాంతియుత సామరస్య భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామంలోని శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మొదటిసారిగా గ్రామానికి వచ్చిన తహసీల్దార్‌ను గ్రామ సర్పంచ్ ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం తహసీల్దార్ గ్రామంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎంపీఓ వెంకట్, పంచాయతీ కార్యదర్శి అనిత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రామస్వామి, శ్రీనివాసరావు, వార్డు సభ్యులు కే.కృష్ణయ్య, బక్కమ్మ, గ్రామ గ్రామస్తులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బిజినేపల్లి : మండల కేంద్రంలో రూ.6కోట్ల 50లక్షలతో అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి నిర్మాణం పనులకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పను లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు, ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. అనంతరం వెలుగొండ గ్రామంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో చనిపోయిన బాధితుని భార్యకు రూ.2లక్షల చెక్కును బాధితు రాలికి అందజేశారు.

బాధితులకు అండగా ఎమ్మెల్యే..

మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులకు రోడ్లకు ఇరువైపులా ఉన్న డబ్బాలను తొలగించడంతో అంబేద్కర్ చౌరస్తాలో శిలాఫలకంకు భూమిపూజ చేయడంతో బాధితులు వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయన సాను కూలంగా స్పందించి ఎవరి డబ్బాలు ఉన్నాయో వారికి యధావిధిగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పులిందర్ రెడ్డి, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు మంగి విజయ్, వట్టెం ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నాయకులు శేఖర్ రావు, రాములు నాయక్‌లు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో 5 కోట్ల రూపాయలతో చేపట్టిన నల్లవెల్లి రోడ్డు విస్తరణ పనులను సోమవారం పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఈ సందర్భంగా పనుల పురోగతి అడిగి తెలుసుకున్నారు. పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, సదరు కాంట్రాక్టర్‌ను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 5 కోట్లతో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్,డివైడర్ నిర్మాణం పనులు పూర్తి నల్లవెల్లి రోడ్డున సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎస్‌ఐని సస్పెండ్ చేయాలంటూ ధర్నా



కోడేరు : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు సోమవారం దళిత సంఘాల నాయకులు ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలో ని మైలారం గ్రామానికి చెందిన సర్పంచ్ మశన్న ఓ భూమి పంచాయతీలో మాట్లా డేందుకు వచ్చాడు. అయితే ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి ఈ పంచాయతీలో నీకేం అవసరం ఉందంటూ చేయి చేసుకున్నాడని సర్పంచ్ మశన్న విలేకరులకు తెలిపాడు. దీంతో సమాచారం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్ ముందు ఎస్‌ఐని సస్పెండ్ చేయాలంటూ, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటూ నిరసన వ్యక్తం చేశారు.

దాడిని ఖండించిన మాజీ మంత్రి జూపల్లి..

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మైలారం సర్పంచ్ మశన్నపై ఎస్‌ఐ శేఖర్ రెడ్డి దాడికి పాల్పడడంతో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ధర్నా కార్యక్రమానికి చేరుకుని ఎస్‌ఐ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. దళితులమని చెప్పినా కూడా ఎస్‌ఐ వినిపించుకోకుండా మశన్నపై, అదే గ్రామానికి చెందిన వారిపై చేయి చేసుకోవడం సరైనది కాదని ఆయన తీవ్రంగా ఖండించారు.

పోలోజు సత్యంకు నంది నటరాజ్ అవార్డు

కందనూలు : తెలంగాణ బోనాల సంబరాలు 2023 అవార్డు ప్రజెంటేషన్ కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ఆడిటోరియంలో సోమవారం ముఖ్య అతిథులుగా చైర్మన్ తెలంగాణ స్టేట్ వేణుగోపాల చారి, డీసీబీ సెంట్రల్ జోన్ హైదరాబాద్ రామదాసు తజావత్, దైవజ్ఞ శర్మచే నంది నటరాజ్ అవార్డు ప్రధానం చేసి పోలోజు సత్యం సాయిలహరిని సన్మానించారు. సాయి లహరి అకాడమీ నాగర్‌కర్నూల్ చిన్నారులచే కూచిపూడి నృత్యం ప్రదర్శన అతిథుల మన్ననలు పొందారు. చిన్నారులకు నంది నటరాజు మెమెంటో, మోడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. నాగర్‌కర్నూల్‌కు ఎంతో పేరును తీసుకొచ్చారు.


బుచ్చన్న గౌడ్ పాత్ర వెలకట్టలేనిది

వెల్దండ : తెలంగాణ ఉద్యమంలో మాలే బుచ్చన్నగౌడ్ పాత్ర వెలకట్టలేనిదని వెల్దండ గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ అన్నారు. మలిదశ ఉద్యమకారుడు మాలే బుచ్చన్నగౌడ్ మృతికి సోమవారం వెల్దండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణంలో బుచ్చన్నగౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో బుచ్చన్నగౌడ్ చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు నాగరాజు గౌడ్, తాలూకా యూత్ ఉపాధ్యక్షుడు మట్టవిష్ణుగౌడ్, వెల్దండ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులు శ్రీనుగౌడ్, మండల నాయకుడు నిరంజన్ గౌడ్, కొమురయ్య గౌడ్, రవి గౌడ్, యూత్ అధ్యక్షుడు శివ గౌడ్, రామస్వామి గౌడ్, సాయిబాబు గౌడ్, భరత్ గౌడ్, రఘుగౌడ్ ఉన్నారు.

జేఈఈ ర్యాంకర్‌కు ఘన సన్మానం

తెలకపల్లి : మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి పి.యశ్వంత్ జేఈఈ అడ్వాన్సుడ్‌లో 3260ర్యాంకు సాధించి ఐఐటి ధన్బాదులో మైనింగ్ మిషనరీ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించడంతో సోమవారం పాఠశాల అధ్యక్షులు కే.లక్ష్మారెడ్డి, సలహాదారులు కే.రఘురాంరెడ్డిల సూచన మేరకు ర్యాంక్ సాధించిన పి.యశ్వంత్‌ను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తులో ఎదిగి మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి.ప్రభాకర్, బాలు, ఉపాధ్యాయులు అనిత, పాష, కిషోర్, శివ, విష్ణు, కార్తీక్, రాజు, వాసు, శ్రీశైలం, నరేందర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'దళితులపై వివక్ష చూపుతున్న సర్కార్'



కందనూలు : దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దళిత సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితు లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తుందన్నారు. దళిత బంధు పథకానికి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం లేదన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు తమ అనుచర వర్గా లకు ఉపయోగపడే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని, హైకోర్టు ఉత్తర్వులు సైతం పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి అవుట వెంకటస్వామి, మారేడు శివశంకర్, చిన్నపాగ శ్రీను, శివకృష్ణ, జెట్టీ ఉత్తయ్య, గడ్డం శ్రీను, దాసరి బాలకృష్ణ, శివ రాములు, శ్రీను, వెంకటస్వామి, లక్ష్మణస్వామి, బాలపీరు, కరీం పాల్గొన్నారు.

లైంగిక వేధింపులపై విద్యార్థులకు అవగాహన

పెద్దకొత్తపల్లి : ఈ మధ్యకాలంలో విద్యార్థిని, విద్యార్థులపై, స్త్రీలపై లైంగిక వేధింపులు జరగడం మితిమీరి పోతున్నాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ రాజేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని హైస్కూల్లో షీ టీం ఆపరేషన్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ రాజేశ్వరరావు, షీటీం ఇంచార్జ్ విజయలక్ష్మి విద్యార్థిని విద్యార్థులకు తెలియ పరుస్తూ వాటిని ఇలా ఎదుర్కోవాలి తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రాజు యాదవ్, షీ టీం ఇన్చార్జి ఏఎస్‌ఐ విజయలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య 1098 సిబ్బంది రేణుక, కవిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మదిలేటి, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టికెట్ కోసం అధిష్టానంపై ఎమ్మెల్సీ ఒత్తిడి ..!

- జైపాల్ యాదవ్‌కు టికెట్ ఇస్తే ఓడిస్తాం అనుచరుల అల్టిమేటం
- రహస్య సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చ



నవతెలంగాణ- కల్వకుర్తి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. సీఎం కేసీఆర్ ఇటీవల నిర్వహించిన సర్వేలో కసిరెడ్డి నారాయణ రెడ్డి పేరు మొదటి స్థానంలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఆయనకు బీఆర్ఎస్ టికెట్ ఇస్తే సునాయాసంగా విజయం సాధిస్తాడని సంకేతాలు పార్టీకి చేరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కసిరెడ్డి నారాయణరెడ్డి సీరియస్‌గా ప్రయత్నాలు మొదలు పెట్టారు. రెండు రోజుల క్రితం కందుకూరు సమీపంలో ఓ ఫామ్ హౌస్‌లో నియోజవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో రహస్య సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు.



దాదాపు 250మంది ముఖ్య నాయకులతోపాటు మాజీమంత్రి చిత్తరం జన్‌దాస్, నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, తలకొండపల్లి జడ్పీ టీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు. సమావేశానికి హాజరైన నాయకులు అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు. నియోజకవర్గం నుంచి జైపాల్ యాదవ్‌కు టికెట్ ఇస్తే ఎట్టి పరిస్థితుల్లో ఆయనకు సహకరించబోమని, ఇండిపెండెంట్ అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలిపి గెలిపిస్తామని స్పష్టం చేశారు. దీంతో నియోజకవర్గ అధికార పార్టీలో ప్రకంపనలు నెలకొన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలలో జైపాల్ యాదవ్ విజయం కోసం నారాయణరెడ్డి కృషి చేసినప్పటికీ గెలుపొందిన అనంతరం ఆయనపై దాడి చేసేందుకు జైపాల్ యాదవ్ వర్గీయులు ప్రయత్నించారు. అప్పటి నుంచి వారు ఎడ మొహం, పెడమొహంగా ఉంటూ వచ్చారు. ఈసారి పార్టీ టిక్కెట్ జైపాల్‌కు వస్తే ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని ఎమ్మెల్సీ వర్గీయులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. మొత్తం మీద కల్వకుర్తి నియోజకవర్గ అధికార పార్టీలో ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. జైపాల్ యాదవ్ అనుచరులు మాత్రం బీసీ కోటాలో మళ్లీ టికెట్ వస్తుందని ప్రచారం సాగిస్తున్నారు. ముందు ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.

కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్కరే గైనకాలజిస్ట్

- గర్భిణీలకు అందని సరైన వైద్యం

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరతతో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందక కొంతమంది చనిపోతుండగా, మరికొంత మంది బతుకు జీవుడా అంటూ హైదరాబాద్, మహబూబ్‌నగర్ ఆసుపత్రులకు వెళ్తున్నారు. ప్రధానంగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ డాక్టర్ ఒక్కరే ఉండడంతో గర్భిణీలకు సరైన వైద్య సేవలు అందడం లేదు. 24గంటలు గైనకాలజిస్ట్ డాక్టర్ ఒక్కరే ప్రసవాలకు వచ్చే మహిళలకు వైద్యం చేయలేక చేతులు ఎత్తేసే పరిస్థితి నెలకొంది. ఒకవైపు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్య మరింత పెరగాలని టెలికాన్ఫిడెన్స్‌లో డాక్టర్లపై ఒత్తిడి తెస్తున్నారు. తప్ప ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పనతో పాటు ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో గైనకాలజిస్ట్ అలకనంద అనే డాక్టర్ ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆమెను డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతానికి పంపించారు. దీంతో ఇక్కడ ప్రస్తుతం విజయ్‌కుమార్ అనే గైనకాలజిస్ట్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రసవ వేదనతో రాత్రి వేళలో ఆసుపత్రికి వచ్చే మహిళలకు సకాలంలో సరైన వైద్యం అందడం లేదన్న విమర్శలు ఉన్నాయి.



తూతూ మంత్రంగా సమావేశాలు..

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల ఆసుపత్రి సలహా సంఘం సమావేశాలు స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన జరుగుతున్నప్పటికీ ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. వచ్చామా ఛాయ్ బిస్కెట్ తిన్నామా వెళ్ళామా అన్న విధంగా సమావేశాలు కొనసాగిస్తున్నట్లు పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై ఏనాడూ చర్చించలేదని, వాటి పరిష్కారానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించి గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 128 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. అందులో ధరణికి సంబంధించి 100 వినతులు రాగా, వివిధ శాఖలకు సంబంధించిన 28 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సీతారామారావు డీఆర్‌డీఓ నర్సింగ్‌రావు, ఈడియం నరేష్, పిఎస్ ఖాజా మైను ద్దీన్ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రచారం



కందనూలు : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై నాగర్‌కర్నూల్ జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఈవీఎంలపై ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజలకు అవగాహన కల్పించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గాల్లో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి అందులో ఈవీఎంలు అమర్చి ప్రజల వద్దకే వెళ్లి ఓటు ఏవిధంగా వేయాలని, ఈవీఎం పనితీరు, అనుమానాలు నివృత్తి చేస్తున్నారు. నాలుగు నియోజకవర్గాల్లో ప్రత్యేక మొబైల్ వాహనం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐడీఓసీలో అవగాహన కేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నుండి ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారులు, ప్రజలు ఐడీఓసీలో ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రంలో ఈవీఎం ద్వారా ప్రయోగ నమూనా ఓటు వేసి తన ఓటు తాను వేసిన గుర్తుకే పడుతుందని నిర్ధారణ చేసుకుంటున్నారు. అవగాహన ఏర్పాటుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బిక్షం ఎత్తుకుంటూ స్వీపర్లు నిరసన

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెం టనే ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచా లని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 40రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల స్వీపర్లు బిక్షం ఎత్తుకొని నిరసన వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 160 మంది స్కూల్ స్వీపర్లు కేవలం రూ.1623 అతి తక్కువ వేతనంతో బ్రతుకు బండి లాగిస్తున్నారని, దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోయన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందిం చి కేబినెట్ సమావేశాలలో సమస్యలపై చర్చించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరిగౌడ్, వెంకటయ్యగౌడ్, అర్జున్, మామదల్లి రామస్వామి, నారాయణగౌడ్, వెంకటయ్యగౌడ్, నారాయణ, నిరంజన్, పుల్లయ్య, జయమ్మ, అర్ధారి నారాయణ, ఈశ్వరమ్మ, రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి : సీఐటీయూ



ఊరుకొండ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిత్యం తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్, జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మెలో భాగంగా ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా 26వ రోజు ఆయన గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26వే ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10లక్షలు, పీఎఫ్, ఈఎస్‌ఐ అమలు చేస్తూ, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పరుషరామ్, నాయకులు రాములన్న, మల్లమ్మ, తిరుపతమ్మ, బాలస్వామి, బాలయ్య, జంగయ్య, బాల్ చెన్నమ్మ, బాలమ్మ, జ్యోతి, ఇదమ్మ, కృష్ణయ్య, అలివేల, ఆంజనేయులు, జంగయ్య, చెన్నయ్య, నారాయణ, జంగయ్య, పాల్గొన్నారు.

బల్మూరులో.. : గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 27వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్ల మండల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్మికులు సమ్మెలో భాగంగా పాల్గొనడం జరిగింది.

కందనూలులో.. : బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలనే డిమాండ్‌తో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని యెడల పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్‌లు కొడిగంటి నర్సింహ, గగనం శేఖరయ్య, జిల్లా ఇంచార్జ్ బిసమోళ్ళ యోసేఫ్, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి రాంచందర్, జిల్లా కమిటీ నాయకులు రామస్వామి, కాటం విష్ణుతేజ, అసెంబ్లీల ఇంచార్జ్ లు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, నౌసోళ్ళ గోపాల్, మోహన్ రెడ్డి, కొయ్యల శ్రీనివాసులు, అసెంబ్లీల అధ్యక్షులు మహేష్ యాదవ్, మునిస్వామి, ఏనుపోతుల ఆంజనేయులు, నాయకులు కళ్యాణ్, ఆనంద్, రాంచందర్, లక్ష్మణ్, శివశంకర్, మల్లేష్, మధు, దర్గాస్వామి, కంట్రోల్ రాజు, సురేష్, రాజు, ప్రకాష్, నాగార్జునలు పాల్గొన్నారు.



'తెలంగాణలో కూడా మణిపూర్ లాంటి కుట్రలకు తెర'

కందనూలు : తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని మణిపూర్ మారణహోమం లాగానే ఆందోళన చేస్తామని బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాబురావు ప్రకటించడాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మనాయక్, ఆర్.శ్రీరాంనాయక్‌లు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం జేసీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధిపొందేందుకే ఇటువంటి వ్యాఖ్యలు చేశారన్నారు. బీజేపీ పార్టీ అండదండలతోనే ప్రశాంతంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణలకు తెరలేపారని ఆరోపించారు. ఒకవైపు యావత్ దేశం బీజేపీ పాలిత మణిపూర్ మారణ హోమంపై స్పందిస్తుంటే సోయం బాబురావు మాత్రం ఇక్కడ అటువంటి మరణ హోమం తెలంగాణలో సృష్టిస్తామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గిరిజన తెగల ప్రజలపై దాడులు, హత్యలు, మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక హత్యాచారాలకు పాల్పడు తుంటే కనీసం ఖండించకూడా మతోన్మాదుల చేతిలో కీలుబొమ్మగా సోయం బాబురావు మారాడని విమర్శించారు. లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని గతంలో ప్రధాని నరేంద్ర మోడీ గారికి 45మంది బీజేపీ పార్లమెంట్ సభ్యుల సంతకాలతో మెమోరాండం ఇచ్చారన్నారు. ఇప్పుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రులకు మెమొరాండం ఇచ్చారన్నారు. రాజ్యాంగ బద్ధంగా 1976లో ఎస్టీ జాబితాలో కలిపిన లంబాడీ గిరిజనులను తొలగించడం సాధ్యం కాదని సోయం బాబురావుకు తెలిసినా ఆదివాసి గిరిజనులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకే చేస్తున్నారన్నారు. సోయం బాబురావు వ్యాఖ్యలపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సోయం బాబురావు వ్యాఖ్యలపై గిరిజన తెగల మధ్య ఘర్షణ జరుగుతే అందుకు బీజేపీ బాధ్యత వహించాలన్నారు.

ప్రజావాణిలో 12 ఫిర్యాదులు

కందనూలు : జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 12మంది ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె.మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. భూతగాదా గురించి ఫిర్యాదు-7, లక్కీ డ్రా స్కీమ్ డబ్బులు కట్టించుకొని డబ్బులు ఇవ్వకుండా పారిపోయాడని ఫిర్యాదు-1, ఇరువర్గాల మధ్య గొడవ-3, భూమి రిజిస్ట్రేషన్ విషయంలో మోసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు-1 వచ్చాయని ఆయన తెలిపారు.

విద్యార్థులకు ఎన్‌ఆర్‌ఐచే ఆర్థిక సహాయం

బిజినేపల్లి : మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల పాలెం గ్రామానికి చెందిన ఇద్దరు ట్రిపుల్ ఐటి విద్యార్థినులకు మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన మౌనిక, గుడ్ల నర్వ గ్రామానికి చెందిన జక్కా దేవకిలకు మహబూబ్‌నగర్ వాస్తవ్యులైన నాగేందర్ రూ.30వేల ఆర్థిక సహాయం అందించారు. మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చంద్రమోహన్‌రెడ్డి, దేదీప్యశ్రీ, ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కందనూలు : నాగర్‌కర్నూల్ డిపో పరిధిలోని ప్రజాప్రతినిధులకు, వివిధ గ్రామాల ప్రజలకు తెలుపు ముఖ్య విషయం ఏమనగా, ఆగస్టు 1న మధ్యాహ్నం 3గంటల నుండి 4గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మీ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు. ఫోన్ చేయవలసిన నెంబరు 9959226288.

గాలికుంటు, చర్మవ్యాధి నివారణకు టీకాలు

తెలకపల్లి : పశువులకు గాలికుంటు, ముద్దచర్మ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉచిత నివారణ టీకాలు పంపిణీ చేస్తున్న ట్లు మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి, పెద్ద పల్లి గ్రామాలలో పశువులకు మండల పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల యజమానులు, కాపరులు తప్పని సరిగా పశువులకు గాలికుంటు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేయించు కోవాలని సూచించారు. కమ్మరెడ్డిపల్లెలో 325ఆవులు, 258గేదేలకు, పెద్దపల్లి లో 535ఆవులు, 456గేదెలకు ఉచిత టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



వంగూరు : వంగూరు మండల పరిధిలోని ఉల్లంపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీభవనానికి సోమవారం భూమిపూజ నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, గువ్వల బాలరాజు అదేవిధంగా గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలపై గ్రామస్తు లతో చర్చించి, సమస్యలు పరిష్కారానికి త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామ న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బక్కయ్య మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, లాల్ యాదవ్, సలేశ్వరం, తిరుపతి, ఏఈ మణిపాల్ నాయక్ పాల్గొన్నారు.

ఆగస్టు 4న ఉచిత కంటి చికిత్స శిబిరం

కందనూలు : జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఆగస్ట్ 4 శుక్రవారం ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రికి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు జిల్లా ఆస్పత్రిలో రక్త పరీక్షలు, సాధార ణ పరీక్షలు, కరోణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. రోగులకు పై పరీక్షలు అన్ని ఒకరోజు ముందే చేయించుకుని, కంటి ఆపరేషన్‌కు అర్హులై ఉంటేనే పంపబడును. మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

డ్రమ్స్ సీడర్ పద్ధతిలో వరిసాగు : ఏఈఓ



పెంట్ల వెళ్లి : మండలం రైతులు డ్రమ్స్ సిడర్ పద్ధతిలో వరిసాగు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సలేశ్వరం తెలిపారు. సోమవారం మండల పరిధిలోని సింగవరం గ్రామంలో రైతు తెలుగు కురుమయ్య తన 3ఎకరాల పొలంలో డ్రమ్స్ సిడర్ పద్ధతిలో వరిసాగు చేసుకుంటున్నాడు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ ఈ పద్ధతి వల్ల కులీల ఖర్చులు రైతుకీ అదా అవుతాయ న్నారు. ఆసక్తిగల రైతులు ఈ విధానాన్ని అవలంబించాలని కోరారు. రైతులు డ్రమ్స్ సీడర్ పద్ధతిలో ఇత్తనాలు వరుసలో పడటం వల్ల మొక్కకు గాలి వెలుతు రు బాగా తగులుతుందని, పిలకలు ఎక్కువగా వస్తాయని, తెగులు ఉధృతి తక్కువగా ఉండి, పంట దిగుబడి అధికంగా వస్తుందని తెలియజేశారు. పంట మామూలు వరి నాటుకునే పద్ధతి కంటే 10-15 రోజులు ముందుగానే కోతకు వస్తుందని తెలిపారు. పొలాన్ని దమ్ము చేసుకొని, చదునుగా చేసుకోవాలని, పొలంలో నీరు నిలవకుండా చూసుకోవాలని, వరి విత్తనాలను 12గంటలు నానబెట్టి 24గంటలు మండకట్టుకున్న, ముక్కు పలిగిన విత్తనాలను డ్రమ్ములలో 3/4వంతు భాగము నింపుకోవాలని, చదును చేసిన పొలంలో దాని లాగుతూ పోవాలని, ఈ విధంగా చేయడం వల్ల విత్తనాలు వరుసలో పడతాయి. సకాలం లో వేసిన 3-5రోజులు లేదా 5-14రోజులు లేదా అవసరాన్ని బట్టి కలుపును బట్టి రెండుసార్లు చేసుకోవడం వల్ల కలుపు నివారణ చేసుకోవచ్చు. తద్వారా పంట దిగుబడి అధికంగా వస్తుందన్నారు. ఈ విధానంలో మొదటిగా దమ్ము చేసినప్పుడు, ఆఖరి దమ్ములో ఒక బస్తా డీఏపీ మాత్రమే వేయాలి. నత్రజని సంబంధిత ఎరువు యూరియాను అధిక మొత్తంలో వేయడం వల్ల తెగులు ఉధృతి అధికంగా ఉంటుంది. యూరియాను ఎక్కువగా వాడకూడదు తగు మెతదులో వేసుకోవాలి. ఈ విధంగా చేసుకోవడం వల్ల రైతులు మంచి లాభాలను పొందవచ్చని తెలిపారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గద్వాల
4
మంగళవారం 1 ఆగస్టు 2023

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్



ధన్వాడ : గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మరికల్ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం స్పందించిన దాఖలాలు లేవని అన్నారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్న ప్రభుత్వానికి తగిన విధంగా గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, బీఎస్పీ నాయకులు అశోక్, రమేష్, సతీష్, శేఖర్, పంచాయతీ కార్మికులు, బాలయ్య పాల్గొన్నారు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్
- తహసీల్దార్‌కు వినతి



ఊట్కూర్ : సమగ్ర శిక్షలో విధులు నిర్మిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు టైం స్కేల్ అమలు చేస్తూ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని పీఆర్సీ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో విధు లు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కిల్ అమలు చేస్తూ ఉద్యోగు లను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాల న్నారు విద్యా శాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని అన్నారు . మృతి చెందిన, క్షతగాత్రులైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు . తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో సరస్వతీ, నర్సింహులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి

- కేవీపీఎస్, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శులు



అలంపూర్ : అలంపూర్ మున్సిపాలిటీ ప్రజలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశన్న డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ పీఎన్ఎమ్ సంఘాల ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు నీటి సరఫరా చేయాలని కోరుతూ మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు వారాలుగా మిషన్ భగీరథ నీళ్ల పట్టణానికి రావడంలేదని, తాగడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. మిషన్ భగీరథ పైపులు లీక్ అయినవి అనే పేరుతో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రజలకు నీళ్ల లేకపోతే ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో పది వార్డులకు ఒక్క వాటర్ ట్యాంకు మాత్రమే ఏర్పాటు చేశారని, అన్ని వార్డులకు ట్యాంకర్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సరఫరా చేయాలని కోరారు. తక్షణమే అధికారులు, పాలకులు స్పందించి మిషన్ భగీరథ పైపులకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. అలంపూర్ నియోజకవర్గం పరిధిలో దాదాపు 80 గ్రామాలకు గత 14 రోజులుగా మిషన్ భగీరథ నల్ల నీళ్ల రావడంలేదని, నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, తక్షణం ప్రత్యాన్మాయ ఏర్పాట్లు చేయాలని ,లేనిచో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి



వంగుర్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి డిమాండ్ చేశారు.సోమవారం జీపీ కార్మికులు కానుగుఆకులు తింటూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం అంగీకరించి జీవో 51ని రద్దు చేసి జీవో 60 ప్రకారం కార్మికుల కనీస వేతనం 19వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 26 రోజులు గడుస్తున్నా గ్రామ పంచాయతీ సిబ్బందిపై దృష్టి పెట్టడం లేదని అన్నారు.ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్ర మంలో జనార్దన్, బాలనారాయణ, లక్ష్మయ్య, రేణుక ,రాఘవేందర్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

- మండల పశువైద్యాధికారి శివరాజ్

తిమ్మాజిపేట : మూడు నెలల దాటినా ఆవు, గేదె జాతి దుడలు, పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి శివరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఆర్సీ తండా ,చేగుంట, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో 631 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ సోకితే ఈ వ్యాధి గాలి ద్వారా ఒక పశువు నుంచి మరొక పశువుకు సోకుతుందని , తీవ్రమైన జ్వరం కాలి గిట్టలు నొప్పులు, నోటిలో పొక్కులు ఏర్పడతాయన్నారు. నాలిక , పెదవులు కలిసే చోట పొక్కులు ఏర్పడి మేత మేయకుండా ఉంటాయని తెలిపారు. దీంతో నీరసించి చనిపోవడం జరుగుతుందని తెలిపారు. గిట్టల దగ్గర పొక్కుల వలన తీవ్రమైన కుంటితనం వలన నడవలేని స్థితి ఏర్పడుతుందని తెలిపారు. గాలికుంటు వ్యాధి నివారణకు తెలంగాణ ప్రభుత్వం పశువర్దక శాఖ ఆధ్వర్యంలో టీకాలు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నరేష్ , తిరుపతయ్య , స్వామి , నిజజీవన్ పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



తిమ్మాజిపేట : మండలంలోని కోడుపర్తి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 137 ఆక్రమణ నుంచి కాపాడాలని గ్రామస్తులు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంకు కావాల్సిన ప్రభుత్వ భూమిని తమ గ్రామంలో గుర్తించడం జరిగిందని, కానీ ఆ ప్రభుత్వ భూమి ఒక భూస్వామి దాదాపు ఒకటిన్నర ఎకరాలు ఆక్రమించారు. ఈ భూమి విషయమై సంబంధిత మండల తహసీల్దార్‌కు గతంలో ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. తమ గ్రామంలో ఉన్న ఈ ప్రభుత్వ భూమిని (సర్వే నెంబర్ 137) కబ్జా నుంచి తప్పించి గ్రామానికి క్రీడ ప్రాంగణంకు కేటాయించాలన్నారు. ఈ భూమిని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇప్పటివరకు భూమిపై ఎలాంటి హక్కులు లేకున్నా కోర్టుకు తప్పుడు ధృవపత్రాలు సమర్పించి ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ భూమిని ఆక్రమణ నుంచి తప్పించి క్రీడా ప్రాంగణంతో పాటు గ్రామంలో నిరుపేదల ఇండ్ల స్థలాలకు, కమ్యూనిటీ భవనాల కోసం వినియోగించుకునేందుకు గ్రామపంచాయతీకి హక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రాముస్తులు బాలస్వామి , నాగయ్య , వెంకటయ్య , మల్లేష్ , తిరుపతయ్య , రాములు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికా రులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 135 ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమతమ సమస్యలను కలెక్టర్ కు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులలో ఆసరా పింఛన్‌కు సంబం ధించి 17 దరఖా స్తులు , విద్యాశాఖ 2 దరఖాస్తులు, భూ సర్వే 2 దరఖా స్తులు , భూ సమ స్యలు తదితర సమస్యలకు సంబంధించి 114 దరఖా స్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు.సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్క దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డీ ఓ చంద్రకళ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై విచారణ అనంతరం చర్యలు : ఎస్పీ సృజన

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం జిల్లా ఎస్పీ కె.సృజన ఆధ్వ ర్యంలో సోమవారం నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 9 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి ఎస్పీ బాధితుల సమస్య లను అడిగి తెలు సుకున్నారు. ఫిర్యాదు లలో ప్లాట్ల విషయంలో ప్రక్క వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలు ఫి ర్యాదు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు , కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు , భార్యభర్తల సమ స్యల పైవచ్చిన ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్దాయిలో విచా రణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్సై లను, సీ.ఐ లను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

రెండు రైస్ మిల్లుల సీజ్



మాగనూర్: మండలకేంద్రంతో పాటు మండలంలోని రైస్ మిల్లులను అధికారులు సీజ్ చేశారు.సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు .. మండల కేంద్రంలోని అమర్ మిల్లు, వడ్వాట్ సమీపంలోని మల్లికార్జున మిల్లును డిప్యూటీ తహసీల్దార్, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఆనందం మాగనూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి మిల్లులను ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో ప్రభుత్వం రైతుల దగ్గర కొనుగోలు చేసిన వడ్లను అమర్ మిల్లులో 70,702 బస్తాలు ఉండవలసిన స్టాకు 4,5 వేలు బస్తాలు మాత్రమే ఉన్నాయని, అదేవిధంగా వడ్వాట్ సమీపంలోని మల్లికార్జున మిల్లులో 97637 బస్తాలు ఉండాల్సిన స్టాక్ 76,000 బస్తాలు మాత్రమే ఉంది. మిగతాది 21637 బస్తాలు మల్లికార్జున మిల్లులో .. అమర్ మిల్లులో 65702 బస్తాలు స్టాక్ తక్కువ ఉంది. సీఎంఆర్ పెట్టడంలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ నియమ,నిబంధనలు పాటించక పోవ డంతో మిల్లుల యజమానులు, మిల్లులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు



చెప్పారు యజమాన్యం వారిపై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీటీ గురురాజురావు, ఆర్ఐ కలప, అటెండర్ కిష్టప్ప, మక్తల్ పీఎస్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీని కలిసిన వాల్మీకులు

గట్టు : ఢిల్లీ ఏయిర్పోర్టులో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు , ఎంపీ రేవంత్ రెడ్డిని సోమవారం వాల్మీకి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంపై లోకసభలో వివరించాలని రేవంత్‌రెడ్డిని కోరినట్లు గట్టు మండలం వాల్మీకి ప్రధాన కార్యదర్శి బోయ లగూడెం వాల్మీకి నాగరాజు తెలిపారు. గద్వాల నియోజ కవర్గ ంలో సర్వే చేసి వాల్మీ కులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరా రు. ఇందుకు టీపీసీసీ అధ్య క్షుడు రేవంత్‌రెడ్డి సాను కూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.



పల్లె ప్రకృతి వనాల పరిశీలన..



మల్దకల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదనపు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగేంద్రం జోగులాంబ గద్వాల జిల్లాలో ఉపాధి హామీ పనులలో భాగంగా ఎంపిక చేసిన కొత్త బృహత్ పల్లె ప్రకృతి వనాలు మద్దెల బండ పెద్ద తండా గ్రామాలను సందర్శిం చారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున తక్షణమే ఇట్టి కొత్త సైట్లలో మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలని, అందరికీ ఉపయోగపడే విధంగా పండ్ల మొక్కలు, మెడికేషనల్ కు సంబంధించి, ఉపయోగపడే మొక్కలు నాటాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపీఓ, టీఏ నాగరాజు, ఇబ్రహీం, పీఎస్ మహేష్ , ఎఫ్ఏ వెంకటేష్ నాయక్ లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

- తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి



జోగులాంబ గద్వాల : రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా శాఖ తపస్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, చాలా సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రమోషన్లు, ట్రాన్సుర్లు కోర్ట్ కేసుల సాకుతో తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నారని అన్నారు. అదేవిధంగా సకాలంలో డీఏలు అందించక ఏరియర్స్ ను కూడా వాయిదాల పద్ధతిలో చెల్లించే విధానానికి స్వస్తి పలకాలని అన్నారు. గత పీఆర్సీ వేరియేషన్ కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి ముందుగా ఐ.ఆర్ ప్రకటించాలని, సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కేజీబీవీ, గురుకుల పాఠశాలలో సమస్య లను పరిష్కరించాలని సోమవారం గద్వాల డివిజన్ లోని ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేసి సమస్య తీవ్రతను రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు తెలియజేయాలని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్(ఆర్డీఓ)కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ.నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, అనిమోని మహేందర్, మురళీధర్ రెడ్డి, ప్రవీణ్, భాస్కర్, రవి కృష్ణ, కృష్ణ కుమార్, రవి, తిమ్మప్ప, నరేష్, నాగరాజు, వెంకటేష్, రమేష్, భాను ప్రకాశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో.. వ్యవసాయ కూలీ మృతి



జోగులాంబ గద్వాల : విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి చెందిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఈడిగోని పల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాగరాజు (28). హనుమంతు పొలంలో వ్యవసాయ పనుల నిమిత్తం కూలీగా వెళ్లాడు. ఎద్దులతో పొలంలో పనులు చేస్తుండగా తెగిపడిన సర్వీస్ వైరు ఎద్దు కాలుకు చుట్టుకొని నాగలికి తగిలింది. నాగరాజుకు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. నాగరాజుకి భార్య, కూతురు, కుమారులు పాల్గొన్నారు.

మిల్లు ఆపరేటర్ మృతి



గట్టు : మండల కేంద్రానికి చెందిన వాకిటి దొడ్డెన్న కుమారుడు వాకిటి ఇంద్ర(21) మిల్లు ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. గట్టు గ్రామానికి చెందిన అంబుస రైస్ మిల్లులో మిల్లు ఆపరేటర్గా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి దాదాపు ఒకటి గంటల సమయంలో డీసీఎంలో బండలు కిందకి దించుతుంటే ప్రమాదవశాత్తు అతని చెస్ట్ మీద పడి తల వెనుక భాగంలో బలమైన గాయాలయ్యాయి. వెంటనే చికిత్స కోసం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనా పై తండ్రి దొడన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నందికర్ తెలిపారు.

కుటుంబ సభ్యులకు పరామర్శ..



బాధిత కుటుంబాన్ని జెడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య , సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించారు. గట్టు మండలానికి చెందిన యువకుడు ఇంద్ర ఆదివారం రాత్రి 12 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్పర్సన్ , సర్పంచ్ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మైనార్టీ సేల్ అధ్యక్షుడికి పరామర్శ



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సేల్ అధ్యక్షుడు ఎండీ అలీ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. సోమవారం హైదరాబాదులోని కాంటినెంటల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయన్ని గట్టు జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచ్ బాసు హనుమంతునాయుడు పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు.

అనారోగ్యంతో ఏపీఓ మృతి

ఊట్కూర్ : స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో జీపీఎస్ పథకంలో పని చేస్తున్న ఏపీఓ ఎల్లయ్య (49) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్య లతో బాధపడుతూ దీర్ఘకాలిక సెలవుల్లో ఉం డి చికిత్స పొందుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమిం చడంతో ఓ ప్రైవేట్ ఆస్ప త్రిలో మృతి చెందారు. ఎల్లయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం. ఎల్లయ్య మృతి చెందడంతో తోటి ఉద్యోగులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.